## కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

- దశాబ్దాల నుంచి ముస్లింలను రాజకీయాలకు వాడుకున్నారు
- మెరుగైన విద్య అవకాశాలు కల్పించింది ముఖ్యమంత్రి కేసీఆర్
- దేశంలో ఎక్కడాలేని బడ్జెట్‌ను అమలు చేస్తున్నాం
- రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ



మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

చాదర్‌ఘాట్, నవంబర్ 11: 'దశాబ్దాల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లిం, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు మాత్రమే వాడుకున్నారు. వారికి మెరుగైన జీవన-స్థితిగతులను కల్పించడంలో ఘోరంగా కాంగ్రెస్ పార్టీ విఫలమయ్యింది. ఉన్నత విద్యాభ్యాసం అందించకుండా ఎంతో మందిని నిరక్ష్యరాసులుగా మిగిల్చారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చినట్లుగా మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారు'అని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తారు. శనివారం ఆజంపురాలోని హోం మంత్రి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల కాలంలో మైనార్టీల సంక్షేమం కోసం కేవం 2,219.57 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. కానీ, ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్లలో ముస్లింలు, మైనార్టీల సంక్షేమం కోసం రూ.10,139.11 కోట్లను ఖర్చు చేశారని ఆయన పేర్కొన్నారు. ముస్లింల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ కేవలం కుట్రలు చేస్తూ, మాటలకు పరిమితమై ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కర్ణాటకలో 95 లక్షలున్న మైనార్టీలకు 2,100 కోట్లు, రాజస్థాన్‌లో 78.06 లక్షలకు 1,973 కోట్లు, బీహార్ రాష్ట్రంలో 1.77 కోట్ల మైనార్టీల జనాభకు కేవలం 700 కోట్లు, జార్ఖండ్‌లో 62.98 లక్షలకు 320.8 కోట్లు, అదే దేశంలోని 25 కోట్ల మైనార్టీల జనాభకు కేంద్ర ప్రభుత్వం 3,097 కోట్ల రూపాయలను బడ్జెట్ కేటాయించిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని 50.05 లక్షల జనాభా ఉన్న మైనార్టీల కోసం ఏకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2,200 కోట్ల బడ్జెట్‌ను కేటాయించి మైనార్టీల పక్షపాతి అని రుజువు చేశారని ఆయన అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 204 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏకకాలంలో ఏర్పాటు చేసి నిరుపేదలైన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నారన్నారు. స్కూళ్లను అప్‌గ్రేడ్ చేస్తూ కాలేజీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 11 మంది ఎంబీబీఎస్, 140 బీడీఎస్, ఒక పైలట్, 1500 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు తీర్చిదిద్ది ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మహమబూబ్‌నగర్‌కు చెందిన టెమ్రీస్ స్కూల్ విద్యార్థికి పైలట్ శిక్షణ కోసం రూ.35 లక్షలు కేటాయించి శిక్షణ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వందల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు, వారికి మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలను కల్పించడంలో రాజీపడడం లేదన్నారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో కల్పిస్తున్న సౌకర్యాలు, కార్పొరేట్ సంస్థలు కూడా కల్పించడం లేదన్నారు.

### రేవంత్ మైనార్టీలకు వ్యతిరేకం

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పూర్తిగా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం కలిగిన వ్యక్తిని అని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ధ్వజమెత్తారు. మైనార్టీలపై కల్లబొల్లి వాగ్దానాలు చేస్తూ మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో పథకాల పేరుతో ఆకర్షించేందుకు కుయుక్తులు పన్నుతురన్నారని, మైనార్టీ డిక్లరేషన్ ద్వారా ఒరిగేదేమీ లేదన్నారు. రాష్ట్రంలో లేని ఎం.ఫిల్ విద్యార్థుల కోసం ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పడం వారి దివాలాకోరుతనానికి నిదర్శమని దుయ్యబట్టారు. అమలుకు సాధ్యం కానీ పథకాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేసేందకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానాలను ఇస్తున్నారని ఆరోపించారు. వాస్తవంగా మైనార్టీల సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఆజం అలీ, ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ తదితరులు ఉన్నారు.

### మౌలానా ఆజాద్‌కు ఘనంగా నివాళి..

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి హోం శాఖ మంత్రి మహమూద్ అలీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# జీహెచ్‌ఎంసీ ఓటర్లు 92,50,951

సిటీబ్యూరో, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఓటర్ల తుది జాబితాను ఎన్నికల విభాగం అధికారులు విడుదల చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో(పటాన్‌చెరు నియోజకవర్గంలోని రెండు డివిజన్లకు) ఓటర్లు మొత్తం 1,09,56,477గా తేలింది. కాగా, జీహెచ్‌ఎంసీ పరిధితో పాటు రంగారెడ్డి జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలు మేడ్చల్ కలుపుకొంటే ఓటర్ల సంఖ్య 1,09,56,477గా తేలింది. అక్టోబర్ 4న విడుదల చేసిన తుది జాబితా తర్వాత ఎన్నికల విభాగం అధికారులు గత నెల 31 వరకు కొత్త ఓటర్ల దరఖాస్తులకు అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలోనే గడిచిన 10 రోజులుగా కొత్త ఓటర్లకు అవకాశంతో పాటు చనిపోయిన ఓటర్లు, నకిలీ ఓటర్లు, వేరే ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లను గుర్తించి వారిని జాబితా నుంచి తొలగించారు. దాదాపుగా 55వేల మంది కొత్త ఓటర్ల ఎన్నికల సంఘం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మహానగర పరిధిలోని కోటి తొమ్మిది లక్షలకు మందికి పైగా ఓటర్లు ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. ఈ మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి ఎన్నికల విభాగం అధికారులు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేయనున్నారు. తుది ఓటరు జాబితా ప్రకారంగా 24 నియోజకవర్గాల్లో అత్యధికంగా శేరిలింగంపల్లిలో 732587 ఓటర్లుగా మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత కుత్బుల్లాపూర్ 6,99,042, మేడ్చల్ 6,37,838, ఎల్బీనగర్ 5,93,712, రాజేంద్రనగర్ 5,81,937 ఓటర్లతో టాప్ ఐదులో నిలిచాయి. ఇక అత్యల్పంగా చార్మినార్‌లో 2,26,117 మంది ఓటర్లు కలిగి ఉన్నారు. కాగా థర్డ్‌జెండర్‌లు 1170 మంది కాగా, ఎన్నారైలు, సర్వీస్ ఓటర్లు ఇతరుల జాబితాలో ఉన్నారు.




| | |
|---|---|
| రంగారెడ్డి, మేడ్చల్, జీహెచ్‌ఎంసీ కలిపి | 1,09,56,477 |
| అత్యధికంగా శేరిలింగంపల్లిలో | 7,32,587 |
| కుత్బుల్లాపూర్‌లో | 6,99,042 |
| అత్యల్పం చార్మినార్‌లో | 2,26,117 |
| హైదరాబాద్ జిల్లా | 45,36,852 |
| రంగారెడ్డి జిల్లా | 35,22,501 |
| మేడ్చల్ జిల్లా | 28,19,067 |

### జీహెచ్‌ఎంసీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| | నియోజకవర్గం | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు, | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|---|
| 1 | ముషీరాబాద్ | 274 | 1,55,168 | 1,46,607 | 13 | 3,01,788 |
| 2 | మలక్‌పేట | 300 | 16,088 | 1,56,972 | 14 | 3,17,866 |
| 3 | అంబర్‌పేట | 236 | 1,40,206 | 1,36,883 | 14 | 2,77,103 |
| 4 | ఖైరతాబాద్ | 245 | 1,53,968 | 1,42,011 | 35 | 2,96,014 |
| 5 | జూబ్లీహిల్స్ | 329 | 2,02,308 | 1,82,937 | 20 | 3,85,265 |
| 6 | సనత్‌నగర్ | 229 | 1,29,326 | 1,19,688 | 8 | 2,49,022 |
| 7 | నాంపల్లి | 277 | 1,71,262 | 1,61,492 | 10 | 3,32,764 |
| 8 | కార్వాన్ | 311 | 1,84,418 | 1,75,004 | 9 | 3,59,431 |
| 9 | గోషామహల్ | 235 | 1,41,349 | 1,29,245 | 29 | 2,70,623 |
| 10 | చార్మినార్ | 198 | 1,18,272 | 1,07,815 | 30 | 2,26,117 |
| 11 | చాంద్రాయణగుట్ట | 305 | 1,68,945 | 1,68,838 | 32 | 3,37,815 |
| 12 | యాకత్‌పుర | 332 | 1,79,151 | 1,73,946 | 31 | 3,53,128 |
| 13 | బహదూర్‌పుర | 263 | 1,59,630 | 1,56,987 | 49 | 3,16,666 |
| 14 | సికింద్రాబాద్ | 220 | 1,31,776 | 1,30,716 | 25 | 2,62,517 |
| 15 | సికింద్రాబాద్-కంటోన్మెంట్ | 232 | 1,25,964 | 1,24,761 | 8 | 2,50,733 |
| 16 | మల్కాజిగిరి | 411 | 2,46,731 | 2,42,242 | 11 | 4,88,984 |
| 17 | కుత్బుల్లాపూర్ | 582 | 3,66,660 | 3,32,223 | 159 | 6,99,042 |
| 18 | కూకట్‌పల్లి | 417 | 2,42,800 | 2,20,884 | 123 | 4,63,807 |
| 19 | ఉప్పల్ | 407 | 2,75,216 | 2,54,140 | 40 | 5,29,396 |
| 20 | ఎల్బీనగర్ | 570 | 2,84,024 | 3,09,557 | 131 | 5,93,712 |
| 21 | మహేశ్వరం | 511 | 2,65,307 | 2,81,203 | 67 | 5,46,577 |
| 22 | రాజేంద్ర నగర్ | 535 | 2,78,898 | 3,02,995 | 44 | 5,81,937 |
| 23 | శేరిలింగంపల్లి | 622 | 3,43,875 | 3,88,563 | 149 | 7,32,587 |
| 24 | పటాన్‌చెరువు (రెండు డివిజన్లు) | | 40,594 | 37,455 | 08 | 78,057 |
| | మొత్తం | 6,224 | 46,66,728 | 45,83,164 | 1,059 | 92,50,951 |
| | మేడ్చల్ | 580 | 3,28,222 | 3,09,568 | 48 | 6,37,838 |
| రంగారెడ్డి | | | | | | |
| | చేవెళ్ల | 298 | 1,29,370 | 1,32,631 | 04 | 2,62,005 |
| | కల్వకుర్తి | 262 | 1,19,062 | 1,22,693 | 07 | 2,41,762 |
| | షాద్ నగర్ | 252 | 1,17,278 | 1,19,045 | 15 | 2,36,338 |
| | ఇబ్రహీంపట్నం | 319 | 16,786 | 1,65,760 | 37 | 3,27,583 |
| | జీహెచ్‌ఎంసీ+మేడ్చల్+రంగారెడ్డి(రూరల్) కలిపి.. | | | మొత్తం ఓటర్లు: | | 1,09,56,477 |

## యువతులు జాగ్రత్తగా ఉండండి

సిటీబ్యూరో: సోషల్ మీడియాతో యువతులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తులతో వీడియోకాల్ అస్సలు మాట్లాడవద్దని నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యా సూచించారు. శనివారం నగర పోలీసు కమిషనరేట్‌లో సీపీ మాట్లాడుతూ ఇటీవల ఇద్దరు బాలికలను ఇద్దరు మైనర్లు సోషల్ మీడియా ద్వారా పరిచయం చేసుకుని స్నేహం ముసుగులో వారితో వీడియో చాట్ చేశారని, ఆ సమయంలో వీడియోకాల్స్ ద్వారా వీడియో రికార్డ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆ వీడియోలను నగ్నంగా మార్ఫింగ్ చేసి బాలికలను బ్లాక్‌మెయిల్ చేసి, బెదిరింపులకు పాల్పడి వారిపై లైంగికదాడి చేశారని వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల నుంచి బెదిరింపులు వచ్చినవెంటనే బాధిత మైనర్ బాలికలు వారి కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు లేదా పోలీసులకు సమాచారం ఇచ్చినా విషయం బయటకు తెలియకుండా నిందితుల ఆటకట్టించేవారమని, జరగరాని నష్టం జరిగిపోయిన తరువాత వారి నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు.

## 'కాంగ్రెస్ పార్టీని బహిష్కరించాలి'

రవీంద్రభారతి,నవంబర్ 11: క్రైస్తవ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని ఎస్టీ క్రైస్తవులు అసెంబ్లీ ఎన్నికల్లో బహిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ సెక్యూలర్ వ్యతిరేక, దళిత క్రైస్తవ నిర్లక్ష్య, రాజ్యాంగ సమానత్వపు హక్కుల ఉల్లంఘన వైఖరిని ఖండిస్తూ రాబోయే ఎన్నికల్లో 33 జిల్లాలో ఉన్న దళిత క్రైస్తవులు ముఖ్యంగా ఎస్టీ క్రిస్టియన్లు కాంగ్రెస్ పార్టీని బహిష్కరించాలని దళిత క్రైస్తవ రిజర్వేషన్ సాధన సమితి, డీసీ-ఆర్‌ఎస్‌ఎస్, భారత క్రిస్టియన్ కౌన్సిల్ బీసీసీ తదితర నేతలు తీర్మానం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగళ్ల పోచయ్య ఇజ్రాయేలు ,జనరల్ సెక్రటరీ బిషప్ ఎం. శ్యాములు, క్రిస్టియన్ పొలికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కన్వీనర్ జేరూషలేం మత్తయ్య పాల్గొని మాట్లాడారు. క్రాంగ్రెస్ పార్టీ సెక్రులర్ ముసుగులో దళిత క్రైస్తవులను నిర్లక్ష్యం చేయడం, హేళనగా మాట్లాడడం, రాజ్యాంగ సమానత్వపు హక్కుల ఉల్లంఘన వైఖరిని ఖండిస్తూ తెలంగాణలోని 33 జిల్లాల్లో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బహిష్కరించాలన్నారు.